# వైభవంగా ప్రహర్షిత
# శారీ ఫంక్షన్ వేడుకలు

## ఆశీర్వదించిన పేరెంట్స్ కమిటీ



**పర్వతగిరి/ఫిబ్రవరి 18(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామంలో బుధవారం పీ.ఎం. శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గోగుల లావణ్య-బాబు దంపతుల కుమార్తె ప్రహర్షిత శారీ ఫంక్షన్ (ఓణి వేడుక) అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు  హాజరైన పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, ప్రహర్షితకు నూతన వస్త్రాలను బహుకరించి, స్వీట్లు తినిపించి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామంలో కోలాహల వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ ఐలపాక స్వప్న, మాజీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, సభ్యులు మహంకాళి యాదగిరి, గజవెల్లి స్వప్న, మాదాసి కృష్ణ, జన్ను కుమారస్వామి, మజ్జిగ అనిల్ రావు, ఆరూరి అశోక్, సింగారపు గోపాల్, మేకరి మల్లికార్జున్, బండారి రాజు, చిర్ర యాకూబ్, నరకుడు రవీందర్ తో పాటు పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ.

వేడుక అనంతరం, తమ ఆత్మీయ మిత్రుడు, రంజిత్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న పేరెంట్స్ కమిటీ సభ్యులు, పర్వతగిరిలోని ఆయన నివాసానికి వెళ్లారు. రంజిత్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.